ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటన కై ఈరోజు న్యూజిలాండ్ చేరుకుంటారు.

2. పదవ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఈరోజు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. చేనేత రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పురస్కారాలు అందజేస్తారు.

3. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ - తాత్కాలిక ప్రభుత్వాధిపతిగా నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్‌ను నియమించారు.

4. మహిళల 50 కిలోల రెజ్లింగ్ సెమీఫైనల్స్ లో ఫోగాట్.. 5-0 తేడాతో క్యూబాకు చెందిన యుస్నె లిస్ గుజమన్ ను ఓడించి స్వర్ణ పతక రేసులో నిలిచారు.

## PREZ- NEW ZEALAND

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటనకై కోసం ఈరోజు న్యూజిలాండ్ చేరుకుంటారు. న్యూజిలాండ్ గవర్నర్ జనరల్ డామే సిండి కిరో ఆహ్వానం మేరకు రాష్ట్రపతి న్యూజిలాండ్‌ను సందర్శిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము - గవర్నర్ జనరల్ కిరోతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహిస్తారు. తర్వాత ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌ను కలుస్తారు. అనంతరం ద్రౌది ముర్ము ఒక విద్యా సదస్సులో ప్రసంగిం చి, ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు . ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యే విధంగా ఈ పర్యటన సానుంది. ముర్ము తన 2 రోజుల ఫిజీ పర్యటన ముగించుకుని న్యూజిలాండ్ చేరుకుంటారు. పసిఫిక్ ద్వీప దేశాన్ని సందర్శించిన మొదటి భారత రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు పొందారు. ఫిజియన్

నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించడంతో పాటు, ముర్ము భారతీయ ప్రవాసులతో సంభాషించారు. నాడిలోని శ్రీ శివ సుబ్రమణ్య ఆలయాన్ని సందర్శించారు.

NSD

**NATIONAL HANDLOOM DAY**

పదవ జాతీయ చేనేత దినోత్సవం ఈరోజు దేశవ్యాప్తంగా జరగనుంది. ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన నేత కార్మికులకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ సంత్ కబీర్ అవార్డులు, జాతీయ చేనేత పురస్కారాలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తో పాటు పలు పారిశ్రామికవేత్తలు , ఎగుమతిదారులు, డిజైనర్లు, వెయ్యికి పైగా చేనేత కార్మికులు పాల్గొంటారు. చేనేత రంగపు ప్రాధాన్యతను, చేనేతలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను తెలియచెప్పడమే ఈ ఉత్సవాల ఉద్దేశ్యం.

NSD

**PM - PREZ AWARD**

ఫిజీ దేశ అత్యున్నత పురస్కారం 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ 'ని అందుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలి పారు. ఇది ప్రతి భారతీయుడూ గర్వపడాల్సిన క్షణమని మోదీ అన్నారు. ద్రౌపది ముర్ము నాయకత్వానికి , భారత్, ఫిజీ ప్రజల మధ్య నెలకొన్న చారిత్రక బంధానికి ఈ పురస్కారం గుర్తింపు వంటిదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

NSD

**BANGLADESH - INTERIM GOVT**

బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్‌ను నియమించారు. ఢాకాలోని అధ్యక్ష భవనం బంగాభబన్‌లో త్రివిధ దళాల అధిపతులు , విద్యార్థి ఉద్యమానికి చెందిన 13 మంది సభ్యుల

ప్రతినిధి బృందంతో అధ్యక్షుడు షహబుద్దీన్ నిన్న జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వివిధ రాజకీయ పార్టీలతో సంప్రదింపుల తర్వాత తాత్కాలిక ప్రభుత్వంలోని ఇతర సభ్యులను ఖరారు చేస్తామని అధ్యక్ష కార్యదర్శి జాయ్నుల్ అబెదిన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. రాష్ట్రపతి పార్లమెంటును రద్దు చేశారు. యూనస్ 2006లో గ్రామీణ బ్యాంక్ ద్వారా పేదరిక వ్యతిరేక పోరాటానికి నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలలో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 440కి పెరిగింది. మరోవైపు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధినేత్రి, మాజీ ప్రధానమంత్రి ఖలీదా జియా గృహనిర్బంధం నుంచి విడుదలయ్యారు.

NSD

**RS- JAISHANKAR- BANGLADESH**

బంగ్లాదేశ్ లోని అస్థిర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత్ ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులతో దౌత్యపరమైన మార్గాల ద్వారా సంప్రదింపులు జరుపుతోంది. 9 వేల మంది విద్యార్థులు సహా మొత్తం 19 వేల మంది భారతీయులు ప్రస్తుతం బంగ్లాదేశ్ లో నివసిస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జయశంకర్ నిన్న రాజ్యసభలో ఈ అంశంపై ఒక ప్రకటన చేశారు. ఢాకాలోని రాయబార కార్యాలయం సూచన మేరకు గత నెలలోనే అధిక శాతం విద్యార్థులు భారత్ తిరిగి వచ్చారని ఆయన తెలిపారు. బంగ్లాదేశ్ లో మైనారిటీల స్థితిగతులను భారత్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని, వారి రక్షణ, సంక్షేమాల కోసం పనిచేస్తున్న పలు సంస్థల కృషిని మంత్రి స్వాగతించారు. అయితే బంగ్లాదేశ్ లో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడే వరకు భారత్ నిశిత దృష్టితో వ్యవహరిస్తుందని జయశంకర్ సభలో వెల్లడించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సరిహద్దు భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. మాజీ ప్రధానమంత్రి హసీనా ముందస్తు అనుమతి తీసుకుని ఆమె ఢిల్లీ చేరారని విదేశాంగ మంత్రి వివరించారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయంతోపాటు,

ఇతర ప్రాంతాల్లోని ఉప రాయబార కార్యాలయాలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం భద్రతను కల్పిస్తుందని జయశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

## AMRIT UDYAN

రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్ ఈనెల 16 నుంచి ప్రారంభమై వచ్చే నెల 15 వరకు ప్రజలు సందర్శించేందుకు అందుబాటులో వుంటుందని రాష్ట్రపతి భవన్ వర్గాలు తెలిపాయి. ఆగస్టు 14న అమృత్ ఉద్యాన్ సమ్మర్ యాన్యువల్స్ సదస్సు 2024 ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటారు. మొదటిసారిగా, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 29వ తేదీని క్రీడాకారులకు, ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కేటాయించారు. రాష్ట్రపతి భవన్‌లోని 35 వ గేట్ నంబర్ ద్వారా ప్రజలకు ప్రవేశం ఉంటుంది.

NSD

**RS-MINIMUM BALANCE:**

పీఎం జన్‌ధన్ ఖాతాలు, కనీస నగదు నిల్వ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలకు కనీస నగదు నిల్వ అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కనీస నగదు నిల్వ నిర్వహించనందుకు ఖాతాదారుల నుంచి వివిధ బ్యాంకులు వసూలు చేసిన ఛార్జీలపై రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఆర్థిక మోసాలను ప్రభుత్వం ఎంత మాత్రం సహించబోదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆర్థిక మోసాలను తగ్గించడానికి బ్యాంకులు, ఆర్‌బిఐ తీసుకుంటున్న వివిధ చర్యలను వివరించారు.

NSD

**LS-FINANCE BILL**

2024 ఆర్థిక బిల్లుపై లోక్ సభ నిన్న చర్చ ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ సభ్యుడు డాక్టర్ అమర్ సింగ్ చర్చను ప్రారంభిస్తూ కేంద్ర బడ్జెట్ అధిక వేతనం పొందే ప్రజలకు మాత్రమే ఉపశమనం కల్పించిందని , మధ్య తరగతి , పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే అంశంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. మరో కాంగ్రెస్ ఎంపీ దీపేంద్ర హుడా మాట్లాడుతూ దేశంలో ఎఫ్‌డిఐలు నిరంతరం తగ్గుముఖం పట్టాయని అన్నారు. పెట్రోల్ , డీజిల్‌పై ఎక్సైజ్ పన్ను తగ్గించాలని , ఎల్ఐసీ, మెడికల్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీని తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యుడు నిషికాంత్ దూబే విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు. ప్రతిపక్షాలు అగ్నివీర్ పథకాన్ని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. కేంద్ర బడ్జెట్ లో ఏంజెల్ పన్నును నిషేధించే ప్రతిపాదన చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని దూబే వివరించారు.

NSD

**SBI - CHAIRMAN**

భారతీయ స్టేట్ బ్యాంక్ నూతన చైర్మన్‌గా సిఎస్ శెట్టిని మూడేళ్ల కాలానికి ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత చైర్మన్ దినేష్ కుమార్ ఖరా స్థానంలో ఆగస్టు 28న శెట్టి బాధ్యతలు స్వీకరించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి వచ్చే మూడు సంవత్సరాల కాలానికి SBI చైర్మన్‌గా శెట్టీ నియామకం కోసం ఆర్థిక సేవల విభాగం ప్రతిపాదనను మంత్రిత్వ నియామకాల కమిటీ ఆమోదించింది.

NSD

**RBI-INTEREST SUBVENTION**

కేంద్రం సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా .. స్వల్పకాలిక పంట రుణాలైన, పశుపోషణ, పాడిపరిశ్రమ, చేపల పెంపకం , తేనెటీగల పెంపకం వంటి అనుబంధ రంగాలకు స్వల్పకాలిక రుణాలను అందించాలని రిజర్వ్ బ్యాంక్ బ్యాంకులను కోరింది. 2024-25 నాటికి రుణ సంస్థలకు వడ్డీ రాయితీ రేటు 1.5 శాతంగా ఉంటుందని , 7 శాతం వడ్డీ రేటుతో రైతులకు 3 లక్షల

రూపాయలు వరకు  అందించాలని   ఆర్‌బిఐ నోటిఫికేషన్‌లో తెలిపింది. సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు 3 శాతం అదనపు వడ్డీ రాయితీ కల్పించాలని ఆర్‌బీఐ పేర్కొంది. స్వల్పకాలిక రుణాలను పొందేందుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ఆర్‌బీఐ పేర్కొంది.

NSD

## MEA LIBYA ADVISORY

లిబియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారతీయులు తమ   ప్రయాణాలను కొంత కాలం నిలుపుకోవాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసింది.  2016 లో లిబియాకు ప్రయాణించే భారతీయు లపై మంత్రిత్వ శాఖ నిషేధం విధించి  న సంగతి తెలిసిందే . లిబియాలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు మార్గంలో అంతర్-ప్రావిన్స్ ప్రయాణాన్ని చేయవద్దని  అత్యవసరమైతే  ట్రిపోలీలోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని మంత్రిత్వ శాఖ సూచించింది.

NSD

**WAYANAD- SEARCH OPERATION**

కొండ చరియలు విరిగిపడ్డంతో అల్లకల్లోలమైన వయనాడ్ లో వరుసగా ఎనిమిదో రోజు సహాయక చర్యలు కొనసా గాయి. మీన్ముట్టి, పొత్తుకల్, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో సహాయక బృందాలు మృతదేహాలు, గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరం చేశాయి.

NSD

CRICKET:

క్రికెట్  వన్డే సిరీస్ లో భాగంగా      లో భారత్ ,  శ్రీలంక మధ్య మూడో  ,  చివరి వన్డే   ఈరోజు కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో మధ్యాహ్నం          2:30 గంటలకు మ్యాచ్

ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ టైగా ముగియగా, రెండో వన్డేలో 32 పరుగుల తేడాతో విజయం సాధించి శ్రీలంక 1-0 ఆధిక్యంలో ఉంది. 27 ఏళ్ల తర్వాత భారత్‌తో జరిగిన తొలి ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకోవడానికి కేవలం శ్రీలంక ఒక్క అడుగు దూరంలో వుంది. మరోవైపు, ఈరోజు జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాలని భారత్ పట్టుదలగా వుంది. 1997 నుంచి ఇప్పటి వరకు శ్రీలంకతో భారత్ సిరీస్ ఓడిపోలేదు.

NSD

**PARIS OLYMPICS**

పారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ లో భాగంగా ఈరోజు మారథాన్ రేస్ వాక్ జరుగుతుంది. మన దేశానికి చెందిన ప్రియాంక, సూరజ్ పన్వార్‌లు పతకం కోసం పోటీపడనున్నారు.

గోల్ఫ్ లో అదితి అశోక్, దీక్షా దాగర్, - హై జంప్‌లో సర్వేష్ కుషారే, 100 మీటర్ల హర్డిల్స్ లో జ్యోతి యర్రాజీ పోటీల్లో పాల్గొంటున్నారు.

టేబుల్ టెన్నిస్‌లో మహిళల క్వార్టర్ ఫైనల్‌లో జర్మనీతో భారత్ తలపడనుంది.

వెయిట్‌లిఫ్టింగ్‌లో, మహిళల 49 కిలోల విభాగంలో మీరాబాయి చాను ఈరోజు పాల్గొంటుంది.

పురుషుల 3 వేల మీటర్ల స్టీపుల్‌చేజ్ ఫైనల్‌లో అవినాష్ సేబుల్ పాల్గొంటారు.

మహిళల 50 కిలోల రెజ్లింగ్ పోటీ సెమీఫైనల్స్ లో ఫోగాట్.. 5-0 తేడాతో క్యూబాకు చెందిన యుస్నెలిస్ గుజమన్ ను ఓడించి స్వర్ణ పతక రేసులో నిలిచింది.

మరోవైపు పురుషుల హాకీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో జర్మనీపై భారత్ 2-3 తేడాతో ఓడిపోయింది. ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత్ స్పెయిన్‌తో తలపడనుంది.

NSD

**SHUKLA::AASHISH MP-II 07.08.2024**
**PREZ- NEW ZEALAND**

President Droupadi Murmu will arrive in New Zealand today on a 3-day

state visit. She is visiting New Zealand at the invitation of Governor General of New Zealand, Dame Cindy Kiro. During the visit, President Murmu will hold bilateral meeting with Governor General Kiro and meet Prime Minister Christopher Luxon. President Murmu will also address an education conference and interact with Indian community and friends of India. The visit will provide further impetus to India-New Zealand bilateral relations. President Murmu will reach New Zealand after completion of her 2-day State visit to Fiji. She bacame the first Indian President to visit the pacific island nation. Besides holding bilateral meetings with Fijian Leaders, President Murmu interacted with the Indian diaspora and visited the Sri Siva Subramaniya temple in Nadi. Our correspondent covering the event has filed this report:

**[V/C- SRI SAI]**

***President Droupadi Murmu's two-day visit to Fiji is being hailed as historic one that will further India-Fiji relations. During the visit, the President addressed the Fijian Parliament where she said that both the countries must work together to voice the concerns of Global South. She hailed the contributions of Indian Diaspora to pacific region at a community reception. A key takeaway from the visit is the handing over of the documentation allocating project site for the 100-bedded Super Specialty Cardiology hospital in Suva being built with grant in aid from India. This visit comes as India and Fiji mark 75 years of diplomatic engagement and intent to expand their multifaceted engagement to sectors like digital infrastructure and education. SRI SAI FOR AKASHVANI NEWS, FIJI.***

**SRI SAI/FIJI/MAIL/0624 HRS**

**SHUKLA MP-I 07.08.2024**

**NATIONAL HANDLOOM DAY**

10th National Handloom Day will be celebrated today in New Delhi. Vice President Jagdeep Dhankar will confer Sant Kabir Awards and National Handloom Awards to handloom weavers for their outstanding contribution in handloom sector. During the event award Catalogue and Coffee Table Book Parampara- Sustainability in Handloom Traditions of India will be released by

the Vice President. Union Minister of Textiles, Giriraj Singh, Industry representatives, exporters, designers and more than one thousand weavers across the country will be attending this event. Different activities will be organised across the country as a part of celebrations. The celebrations aim to generate awareness about the importance of the handloom sector and its contribution to the socio-economic development of the country.

**CB/SAKLEN/0425**

**SHUKLA MP-I 07.08.2024**

**AMRIT UDYAN**

Amrit Udyan at Rashtrapati Bhavan will open for general public from 16th of this month to 15th of the next month. President Droupadi Murmu will grace the opening of Amrit Udyan Summer Annuals Edition 2024 on 14th of August. For the first time, 29th of August will be exclusively reserved for sports persons to mark National Sports Day. September 5th will be reserved for teachers on Teachers' Day. Entry for the public will be from Gate number 35 of the Rashtrapati Bhavan. Bookings can be made online on the Rashtrapati Bhavan website as well as through Self Service Kiosks placed outside Gate number 35 for Walk-in Visitors.

CB/**SAKLEN/0400**

**SHUKLA MP-II 07.08.2024**

**BANGLADESH - INTERIM GOVT**

Bangladesh President Mohammed Shahabuddin has appointed Nobel laureate Mohammad Yunus as head of an interim government. The decision to this effect was taken at a meeting President Shahabuddin had with chiefs of the three services and a 13-member delegation of Anti-Discrimination Student Movement at Bangabhaban, the presidential palace, in Dhaka yesterday. President's Press Secretary Md. Joynal Abedin told media persons late last night that other members of the interim government will be finalised after consultations with various political parties. The President has also dissolved the Parliament. The Anti-Discrimination Student Movement that spearheaded the protests has earlier said that 84-year-old Yunus has agreed to head the interim government. Yunus won the Nobel Peace Prize in 2006 for his anti-poverty campaign through the Grameen Bank. While the Army took charge on Monday, incidents of violence were reported overnight in many parts of the country and the death toll due to the unrest since mid-July rose to 440. At least 24 people were burnt alive in a hotel owned by a leader of the

Awami League in the western Joshor district. Meanwhile, Bangladesh Nationalist Party (BNP) chief and former Prime Minister Khaleda Zia was released from house arrest. The 79-year-old former prime minister has long battled various ailments, including issues related to the kidney, lung and heart.

**Various Sources/0500**

**SANJIO:AK EPP 06.08.2024**
**FUR REV RS JAISHANKAR BANGLADESH**

India is in close and constant touch with its nationals in Bangladesh through its diplomatic missions amid unrest in the neighbouring country. In a suo-motu statement in both Houses of Parliament over the situation in Bangladesh today, External Affairs Minister Dr S Jaishankar said, presently, around 19 thousand Indian nationals are in Bangladesh, including 9000 students. He said the bulk of the students have already returned to India last month on the advice of the High Commission in Dhaka.

Dr Jaishankar informed the Lok Sabha and the Rajya Sabha that New Delhi is monitoring the situation with regard to the status of minorities. There are reports of initiatives by various groups and organizations to ensure their protection and well-being. He said India welcomes these initiatives but will remain deeply concerned till law and order is visibly restored. He said Indian border guarding forces have also been instructed to be exceptionally in view of this complex situation.

He said Bangladesh Prime Minister Sheikh Hasina had apparently decided to resign from her post after meeting with leaders of security establishments. He informed that she had requested approval to come to India for the moment and arrived in Delhi last evening.

In the last 24 hours, New Delhi has also been in regular touch with the authorities in Dhaka. The External Affairs Minister added that the situation in Bangladesh is still evolving. Bangladesh Army Chief, General Waker-uz-Zaman, addressed the nation yesterday and spoke about assuming responsibility and constituting an interim government.

On India’s diplomatic presence in the neighbouring country, the Minister informed that in addition to the High Commission in Dhaka, there are Assistant High Commissions in Chittagong, Rajshahi, Khulna and Sylhet. He said India expects the host government to provide the required security protection for these establishments and looks forward to their normal functioning once the situation stabilizes. **Later, the House was adjourned**

**for the day.**

<><><>**PARLIAMENT TEAM/2046 HRS**

**SHUKLA MP-I 07.08.2024**

**RBI-INTEREST SUBVENTION**

In view of the continuation of the Modified Interest Subvention Scheme by the Centre, the Reserve Bank has asked banks to provide short term crop loans and short term loans for allied activities including animal husbandry, dairy, fisheries, beekeeping etc. upto an overall limit of 3 lakh rupees to farmers at an interest rate of 7 percent. In a notification, RBI said that the rate of interest subvention to lending institutions will be 1.5 percent for 2024-25. RBI has said that an additional interest subvention of 3 percent should be provided to farmers who repay loans in time. RBI has added that Aadhaar linkage would be mandatory for availing the short-term loans.

Meanwhile, in order to discourage distress sale by farmers and to encourage them to store their produce in warehouses, the benefit of interest subvention under Kisan Credit Card scheme will be available to small and marginal farmers for a further period of up to six months post the harvest of the crop.

**CB/C PRARTHNA/NISHA/MUMBAI/MAIL/0409**

**SHUKLA MP-I 07.08.2024**

**SBI - CHAIRMAN**

The government has appointed C S Setty as Chairman of State Bank of India (SBI) for a period of three years. Mr Setty, currently senior most MD of the bank, will replace incumbent chairman Dinesh Kumar Khara on August 28. The Appointments Committee of the Cabinet has approved the proposal of the Department of Financial Services for the appointment of Mr Setty as chairman of SBI for a period of three years with effect from the date of assumption of charge.

**CB/SJA/NET/0415**

**SHUKLA MP-I 07.08.2024**

**MEA LIBYA ADVISORY**

External Affairs Ministry has issued an advisory urging Indian nationals to avoid non-essential travel to Libya. The Ministry had earlier imposed travel ban on Indian nationals traveling to Libya on 23rd May, 2016. The relaxation is in response to assessment of the prevailing situation in Libya. Indian nationals in Libya have been advised to exercise caution, avoid inter-province

travel by road and remain in contact with the Indian Embassy in Tripoli at emergency phone number: +218943992046.

**CB/Suparna/Mail/0404**

**SHUKLA MP-II 07.08.2024**

**CRICKET - ODI**

In Cricket, third and final ODI between India and hosts Sri Lanka will be played today at R. Premadasa Stadium in Colombo. The match will start at 2:30 PM IST. Sri Lanka are leading the series by 1-0 after winning the second ODI by 32 runs. With the 1st match ending in a tie, Rohit Sharma's Men in Blue can only go for a series leveller in the 3rd ODI. Sri Lanka find themselves on the verge of history as they are just one step away from winning their first bilateral series against India after 27 years. On the other hand, India will be desperate for a win in today's fixture and keep their unbeaten run against Sri Lanka intact. India have not lost a series against Sri Lanka since 1997.

**Various Sources/0358**

**SHUKLA::AASHISH MP-II 07.08.2024**

**PARIS OLYMPICS (V/C- SAVIO)**

"Good Morning India. The 33rd Olympiad in Paris will begin the day with the Marathon Race Walk Mixed Relay where you have to look out for India's Priyanka and Suraj Panwar

Aditi Ashok and Diksha Dagar in Golf, Sarvesh Kushare in High Jump and Jyothi Yarraji the first woman to represent India at the Olympics in 100m hurdles will all be living their Olympic dream.

Today is a crucial day in Table Tennis as India take on Germany in the women's quarter-finals.

In Weightlifting, Mirabai Chanu is a great Indian prospect in the Women's 49kg

The athlete to watch at the Stade de France is army man Avinash Sable in the men's 3000m Steeplechase Final.

In the Women's 50kg class Final, Vinesh Phogat is carrying Indian hearts and hopes in wrestling in the French capital of Paris. ***SAVIO DE NORONHA AT THE 33RD OLYMPIAD."***

**SAVIO/PARIS/WHATSAPP/0612 HRS**